పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# నీటి వనరుల సంరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం







**గంగవరం రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 6:** పోలవరం జిల్లాలో సహజ నీటి వనరులను కాపాడుకోవడం, నీటిని వృథా కాకుండా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీష దేవి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్ బొజ్జి రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో "నీటి భద్రత -- సాగునీటి సంఘాల బాధ్యత" అంశంపై నిర్వహించిన 100 రోజుల కార్యక్రమ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ స్మరణ రాజ్ అధ్యక్షతన నిర్వహించగా కలెక్టర్ దినేష్ కుమార్ ఎమ్మెల్యే శిరీష దేవి చైర్మన్ బొజ్జి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు నిర్వహించబడుతుందని, జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయిలో చెరువులు, కాలువలు, నీటి కుంటల మరమ్మతులపై నివేదికలు సమర్పిస్తే నిబంధనల ప్రకారం పనులు మంజూరు చేస్తామని తెలిపారు. సాగునీటి సంఘాల ద్వారా వాటర్ బడ్జెట్ సిద్ధం చేసి, 100 రోజులలో మరమ్మతు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి గ్రామంలో యాక్షన్ ప్లాన్ రూపొందించి నీటి వనరుల అభివృద్ధికి కృషి చేయాలని, గిరిజన ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల మోటర్ల మరమ్మతులు కూడా చేపడతామని కలెక్టర్ వివరించారు. సమస్యల నివేదికల కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రంపచోడవరం ఎమ్మెల్యే మరియు లెజిస్లేటివ్ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ, గిరిజన రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో గుర్తించిన నీటి వనరుల అభివృద్ధి పనులకు ఐదు రోజుల్లో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో సాగునీటి వసతి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు.

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ భూగర్భ జలాల పెంపుకు కృషి చేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 53 సాగునీటి సంఘాల్లో 49కు ఎన్నికలు పూర్తయ్యాయని, మిగిలిన నాలుగు చోట్ల త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామ సభల ద్వారా నీటి వనరుల మరమ్మతులపై తీర్మానాలు చేసి నివేదికలు పంపాలని సూచించారు.

చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే చెరువులు, కాలువలు మరమ్మతులు పూర్తి చేయాలని తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత నీటి సంరక్షణపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం సిరిగిందలపాడు సమీపంలోని సీతపల్లి వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను అధికారులు పరిశీలించి, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ చెక్‌డ్యామ్ ద్వారా సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ అనుష, మైనార్టీ డైరెక్టర్ షేక్ సుభాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి పి. దేవదానం. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కే. బాలకృష్ణ, డి ఎల్ డి ఓ రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఈ ఈ ఐ శ్రీనివాసరావు, ఉపాధి హామీ పథకం ఏ పి డి శ్రీనివాస్ విశ్వనాథ్, పిఏఓ రాంబాబు, ఎస్ఎంఐ అధికారులు కనకేశ్వరరావు, శ్రీనివాస్, సీతారామశాస్త్రి, ఏ ఈలు హరి, పెద్దిరాజు, స్థానిక నాయకులు పి అనంత మోహన్, బుద్ధ వెంకన్న బాబు, కారం సింహాచలం, మాజీ సర్పంచ్ వై నిరంజని దేవి, ఎంపీడీవోలు ప్రసాద్, సాల్మన్ రాజ్, కుమార్, బాపన్న దొర, లక్ష్మణ్, యాదగిరి ఈశ్వరరావు, వివిధ గ్రామాలకు సంబంధించిన సాగునీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో

# ఎమ్మెల్యే బత్తుల, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి..




**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 6:** నీరు ప్రగతి జల హారతి నినాదంతో సాగునీటి సంఘాల బలోపేతం చేస్తూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జల వనరులను పెంపొందించి కోవాలనే దృఢ సంకల్పంతో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే భారీ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని ఇందులో అందరూ భాగస్వాములు కావాలని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు.

రైతులకు సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక జలధార కార్యక్రమం కోరుకొండ మండలంలో అత్యంత ఘనంగా ప్రారంభమైంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ప్రారంభించారు. వీరితో పాటు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి, రాజమండ్రి ఆర్డీవో, ఇరి గేషన్ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత అనే నినాదంతో రైతుల పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందాలనే ఉద్దేశంతో ఈ పూడికతీత పనులు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఎండకాలంలో కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించి పూడికతీత పనులు రాబోయే వర్షాకాలం మరియు సాగు సమయానికి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామనారరు ఈ పనుల వల్ల సాగునీరు వృధా కాకుండా ప్రతి ఎకరాకూ అందుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా స్థానిక కూలీలకు పనులు కల్పిస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వతమైన జలవనరుల అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడపా శ్రీనివాస్, మద్దాల రమణ, అడ్డాల శ్రీను, ముక్కా రాంబాబు, తానేరు తాతాజీ, డీజే స్వామి, దొడ్డి అప్పలరాజు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు , రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో అంతా నష్టం.





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6.** వాతావరణం లో ఏర్పడిన అకాల మార్పులు కారణంగా సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాలు కురిసాయి. వేసవి కాలం ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్న సమయంలో ఆకాశంలో మేఘాలు కమ్ముకున్నాయి. పట్టపగలే చీకట్లు అలుముకున్నాయి. చినుకులతో ప్రారంభమై ఓ మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసాయి. అయితే ప్రస్తుతం వేసవిలో వాతావరణం పొడిగా ఉండడంతో రైతులు ఆరుబయట జాతీయ రహదారులపై ధాన్యం, మొక్కజొన్న, అపరాలు వంటి వాటిని ఆరబెడుతున్నారు. కాలంతో సంబంధం లేకుండా కురిసిన అకాల వర్షం కారణంగా అటువంటివన్నీ తడిసి ముద్దయ్యాయి. కొన్నిచోట్ల చేతికి వచ్చినవరి పంట నేల ను అంటింది. జీడి, మామిడి పంటకు సైతం తీవ్ర నష్టం వాటిల్లింది. కొన్నిచోట్ల ప్రధాన రహదారులపై వర్షం నీరు నిలిచిపోయింది. అలాగే అరటి, పామాయిల్, వర్జీనియా పొగాకు తోటలలో నీరు నిలిచిపోయింది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్య పంట అయిన వర్జీనియా పొగాకు సైతం దెబ్బతింది. మొత్తం మీద అకాల వర్షం రైతుల్ని నట్టేట ముంచింది అనడంలో ఎటువంటి సందేహము లేదు. ప్రస్తుతం ఎండుమిర్చి సీజన్ కావడంతో కల్లాలలో ఎండిమిరపకాయలను రైతులు ఆరబెట్టారు. అనుకోకుండా కురిసిన వర్షం కారణంగా ఎండిమిరపకాయలు సైతం అక్కడక్కడ తడిసినట్లు సమాచారం. అయితే కొందరు రైతులు ముందు జాగ్రత్త సరిగా ఇంటి మిరపకాయలపై టార్పాయున్లు కప్పి వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనా అకాల వర్షాల కారణంగా అన్ని రకాల పంటలకు అంతా నష్టమే జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ లో 187 అర్జీలు స్వీకరణ

**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల లో వచ్చిన అర్జీలను అధికారులు సమగ్రంగా పరిశీలించి శాశ్వత పరిష్కారాలు చూపాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సమస్యలు తిరిగి "రీ ఓపెన్" కాకుండా, మూల కారణాలను గుర్తించి పూర్తి స్థాయిలో పరిష్కారం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రతి అర్జీపై అధికారులు చొరవ చూపాలని, సమగ్ర పరిష్కారం అందించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించాలన్నారు. "ఈ కార్యక్రమంలో మొత్తం అర్జీలు 187 అర్జీలు స్వీకరించామన్నారు. శాఖల వారీగా (రెవెన్యూ క్లినిక్) 91, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి 37, గృహ శాఖ 16, పాఠశాల విద్య ) 8, మున్సిపల్ పరిపాలన 5, వ్యవసాయం సహకారం 5, పశుసంవర్ధక, పాలు, మత్స్యశాఖ 4, పరిశ్రమలు, వాణిజ్యం 3, పౌర సరఫరాలు 3, మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమం 2, రవాణా ఉ రోడ్లు 2, కార్మిక శాఖ 1, ఆరోగ్య శాఖ 1, ఉన్నత విద్య 1 అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) టి సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎస్ భాస్కర్ రెడ్డి, ఆర్డీవో ఆర్ శివ రాముడు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రంపచోడవరంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర విద్య సదస్సు పోస్టర్ ఆవిష్కరణ




**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:**గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర విద్య సదస్సును విజయవంతం చేయాలనే లక్ష్యంతో సోమవారం రంపచోడవరంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జిల్లా ప్రతినిధులు హాజరై సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగ అభివృద్ధి కోసం ఇటువంటి రాష్ట్ర స్థాయి సదస్సులు కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా విధానాలపై చర్చలు జరిపేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సంఘాలు విద్యా రంగంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సదస్సు విజయవంతానికి ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యార్థుల నాణ్యమైన విద్యపై ప్రత్యేక చర్చలు జరగనున్న ఈ రాష్ట్ర సదస్సు ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేయనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్, పోలవరం జిల్లా అధ్యక్షుడు విశ్వరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శులు సూరిబాబు, కృష్ణారెడ్డి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న వారిని పరామర్శించిన మాజీ మంత్రి వనిత.

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6.** రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. కరగ పాడు గ్రామానికి చెందిన జక్కు భద్రం అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి బాధితుని ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించి ఓదార్చారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో అనారోగ్య బాధితున్ని సైతం పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. అనంతరం గోపవరం గ్రామానికి చెందిన చాపర్ల అనంతలక్ష్మి గారిని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోపాలపురం మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, సాలి వేణు, కోసం రామ్మోహన్ రెడ్డి, ఎస్కే ఖాదర్ వల్లి, సలీం, పోతిరెడ్డి నాగరాజు, బొమ్మిన నాగరాజు తదితరులు మాజీ మంత్రి వనిత వెంట ఉన్నారు.



# భూగర్భ జలాల పెంపు అందరి బాధ్యత.-ఇన్చార్జ్ ఎంపీడీవో సుజాత.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 6.** నీటిని పొదుపు చేస్తూ భూగర్భ జలాలను పెంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇంచార్జ్ ఎంపీడీవో సుజాత అన్నారు. నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. మండలంలోని వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ తదితర శాఖల అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ రానున్న ఇవి వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారులు నీటి వరద ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటి సంఘాలు నీరు యొక్క ఆవశ్యకతను గుర్తించి పొదుపు చేయాలన్నారు. వర్షం నీరు వృధాగా పోకుండా జాగ్రత్తలు తీసుకొని నిల్వ ఉండే విధంగా చూడాలన్నారు. చెరువులో

కాలువలు అనుసంధానం చేయాలన్నారు. సమావేశం అనంతరం ఆయా గ్రామాల్లోని రజకచెరువుల వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు నీటి సంఘాల అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగవరం లో 'మన ఊరు--మన జెండా' కార్యక్రమం





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:**భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో 'మన ఊరు--మన జెండా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భాపనమ్మ తల్లి గుడి సమీపంలో బీజేపీ జెండాను రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి నాయకులు, కార్యకర్తలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సేవలో ముందుండి ప్రజల కోసం కృషి చేయాలనే సంకల్పంతో పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పుట్టపల్లి చిన నీలాలమ్మ, రాష్ట్ర కార్యదర్శి ఎస్. స్వప్నకుమారి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మ, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ నరమాల శ్రీను, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు, గంగవరం మండల జనరల్ సెక్రటరీ జట్ల అర్జున్, జిల్లా ఓబీసీ జనరల్ సెక్రటరీ యం. సూర్యచంద్రతో పాటు సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేట-ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మధ్య ఎంఓయు




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 6**: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల మధ్య విద్యా పరమైన పరస్పర సహకారం మరియు విద్యార్థుల అకాడెమిక్ ప్రగతిని మెరుగుపరచడం లక్ష్యంగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) సోమవారం కుదిరింది. జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. చెన్నారావు, ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీత ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా రెండు కళాశాలల మధ్య అధ్యాపకుల పరస్పర మార్పిడి, విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, సదస్సులు, వర్క్ షాపులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉత్తమ బోధనా పద్ధతుల పంచుకోలు వంటి అంశాలను అమలు చేయనున్నారు. అలాగే విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరియు ఫలితాలను మెరుగుపరచడానికి సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రెండు కళాశాలల అధ్యాపకులు, విభాగాధిపతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు మెరుగైన అకాడెమిక్ సహాయం లభించి, వారి ప్రదర్శన మరింత మెరుగుపడుతుందని ప్రిన్సిపాల్స్ తెలిపారు.


# వైద్య శిబిరంలో 106 మందికి సేవలు





**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 6:**రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో సోమవారం సీతానగరం మండలంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి ఉచిత వైద్య శిబిరంలో సుమారు 250 మందిని పరీక్షించి 106 మందికి వైద్య సేవలందించి నట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనంద మహారాజ్ తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్లు యన్నమని రామచంద్ర రావు, డాక్టర్ శ్రీనివాసరాయుడు, డాక్టర్ సత్యం రమేష్ బాబు, రోగులకు వైద్య పరీక్షలను చేసి మందులను అందించారు. అవసరమైన రోగులకు ఈసీజీ ఎక్స్రే స్కానింగ్ రక్త పరీక్షలతో పాటు థైరాయిడ్, ఫిజియోథెరపీని చేశారు. రోగులతో పాటు వెంట వచ్చిన వారికి భోజన సదుపాయం కల్పించారు. వీరిలో 8 మందికి వేమగిరి ఆసుపత్రిలో కళ్ళజోళ్ళు ఇవ్వనున్నారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ సహాయకులు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి కుమారి జి. సుశీల, యాన్నమని వెంకటరమణ, రామకృష్ణ మిషన్ కోఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల సిబ్బంది, యోగానంద నేత్రాలయ ప్రోగ్రాం మేనేజర్ నక్క చంటిబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం కురిసిన భారీ వర్షానికి మండలంలో పలు గ్రామాలు చీకటమయం.. వెంటనే స్పందించిన అధికారులు..






**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 06:**అడ్డతీగల మండలం లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ గాలి తో కురిసిన వర్షానికి,మండలంలో అనేక చోట్ల చెట్లు నేలకూ వరగడంతో మండలానికి చెందిన అనేక గ్రామాలు ఆదివారం సాయంత్రం నుండి చీకటిమయమయ్యాయి.

కాగా కరెంటు సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మత్తులు ప్రారంభించారు. ఏఈ పి. సుదర్శన్ నేతృత్వంలో ఆదివారం సాయంత్రం నుండి ఏకదాటిగా తన సిబ్బందితో అహర్నిశలు కష్టపడి, సాయంత్రానికి ఒక 6 చెట్లు తొలగించగా రాత్రి చీకటి పడిపోవడంతో మరల ఉదయం 5 గంటల నుండి తన సిబ్బందిని వెంట బెట్టుకుని మరో ఐదు చెట్లను తొలగించి చాలా గ్రామాలకు కరెంటు అందేలా చర్యలు చేపట్టడంతో వేటమామిడి, మల్లవరం మామిళ్ళు, దుప్పుల పాలెం, డి. రామవరం ,రాయిపల్లి, పైడి పుట్ట, తుంగమడుగులు, గ్రామాలకు కరెంట్ అందజేశారు. వేటమామిడి నుండి తుంగమడుగుల వరకు సుమారు 11 చెట్లు నేలకూలడంతో ,ఎక్కడికక్కడ వైర్లు కట్ అయిపోయి ఆయా గ్రామాలకు సరఫరా నిలిచిపోవడంతో, యుద్ధ ప్రాతిపదికన అడ్డతీగల ఏ ఈ సుదర్శన్ తన సిబ్బంది కలిసి, తమ 33 కెవి పరిధిలోని సుమారుగా అన్ని గ్రామాలకు కరెంట్ అందించగలిగారు. ఎంతో వ్యయ ప్రయాసలు పడి కరెంట్ అందించిన కరెంటు సిబ్బందికి, ఈ ప్రాంత వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం . పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి ఈ. స్వప్న కుమారి...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 06;** అంత్యోదయ స్ఫూర్తితో, సుపరిపాలన లక్ష్యంగా "సేవయే పరమావధి -- దేశమే ప్రథమం" అనే భావజాలంతో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం అడ్డతీగల మండలంలో ఘనంగా నిర్వహించారు. జనసంఘ్ కాలం నుండి పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అడ్డతీగల మండలం అనుకులపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడి సమక్షంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. దేశ సేవకే అంకితమై నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారాపు నూకరాజు, సత్యవతి, సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

